# పత్రికా ప్రకటన

ఈ రోజు (**13.08.2025**) విజయవాడ గవర్నరుపేట లోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియం లో యునైటెడ్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యం లో సంయుక్త పేరుతో విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన కార్యక్రమము లో ఈగల్ చీఫ్ ఐజి శ్రీ ఆకే.రవికృష్ణ, ఐపీఎస్ గారు ముఖ్య అతిథులు గా హాజరైనారు

ఈ కార్యక్రమము లో ఈగల్ చీఫ్ ఐజి శ్రీ ఆకే.రవికృష్ణ, ఐపీఎస్ గారు మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ 5 వ వార్షికోత్సవం సందర్భముగా ఈ కార్యక్రమము నిర్వహించినందుకు కాలేజ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నషా ముక్త్ భారత్ 15 ఆగస్టు 2020 లో సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ వారిచే ప్రారంభించబడింది."నషా ముక్త్ భారత్" కి సంబంధించి దేశవ్యాప్తంగా ప్రతిజ్ఞలు జరుగుచున్నవి. దీని ప్రధాన ఉద్దేశం డ్రగ్ ఫ్రీ ఇండియా. ఈ క్యాంపెయినింగ్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి 5 సంవత్సరాలు అవుతున్నది.

అదే విధంగా గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుటకు ఈగల్ (EAGLE- Elite Anti Narcotics Group for Law Enforcement) వ్యవస్థను తీసుకువచ్చింది. ఈగల్ వ్యవస్థ స్థాపించినప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెనింగ్ నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రంలో ఉన్న సుమారుగా 70 లక్షల మంది విద్యార్థులను కాపాడడమే ధ్యేయంగా ఆంధ్రరాష్ట్రం లోని 60,000 విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ప్రారంభించడం జరిగింది. ఈగల్ క్లబ్స్ ముఖ్య ఉద్దేశం గంజాయి, డ్రగ్స్ యొక్క నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం, ఏమైనా సమాచారం ఉన్నచో ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం ఇవ్వడం. ఈగల్ క్లబ్స్ ప్రతి దానిలో నలుగురు విద్యార్థులు, నలుగురు విద్యార్థినిలు, ఇద్దరు అధ్యాయులు ఉంటారు. వీరి ద్వారా ఈగల్ కి సంబంధించిన

అవగాహన కార్యక్రమాలు చేపట్టడం మరియు విద్యాసంస్థల పరిసరాలను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దటం జరుగుతుంది. ఈగల్ క్లబ్స్ ద్వారా ఈగల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించినాము. దీనిలో ప్రధానంగా విద్యార్థులకు ఎన్డీపీఎస్ చట్టం 1985 గురించి తెలియజేస్తూ గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పించడం.

ఐజి ఆకే.రవికృష్ణ, ఐపీఎస్ గారు తన అనుభవాన్ని విద్యార్థులకు పంచుకుంటూ ఇటీవల వైజాగ్ సెంట్రల్ జైలును సందర్శించినప్పుడు దాంట్లో 42 మంది జీవిత ఖైదు పడిన వారిని కలవడం జరిగింది.

ఒక యువకుడు ప్రముఖ విద్యాసంస్థలో కంప్యూటర్ సైన్స్ చదివి డ్రగ్స్ కేసు లో పట్టుబడి 10 సంవత్సరముల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు.అతను కన్నీళ్లు పెట్టుకుంటూ తన భార్య, చిన్న పాపను గుర్తుచేసుకుంటూ బాధపడ్డాడు.

ఒక కుర్రవాడి ఆవేదన – తనకి ఉద్యోగం రాగ మరి కొన్ని రోజుల్లో ఉద్యోగం లో చేరాల్సి ఉండగా తన స్నేహితులతో MDMA డ్రగ్ తో పట్టుబడి ప్రస్తుతం జైలు జీవితం గడుపుచున్నాడు.అమ్మ చెప్పిన మాట విని ఉంటే ఇపుడు నాకు ఈ పరిస్థితి ఉండేది కాదని వాపోయాడు.

ఓ తల్లి ఆవేదన – 2021 ప్రాంతంలో ఒక విద్యార్థికి విజయవాడలో పదవ తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చాడు అబ్బాయి తండ్రి డ్రైవర్ చిన్న కుటుంబం. 10 వ తరగతి లో స్కూల్ ఫస్ట్ రావడం వల్ల ఆ బాబు ఫోటో మార్కులతో స్కూల్ ముందు ప్లెక్సీ పెట్టారు. ఆ తల్లి ప్లెక్సీ లో ఉన్న తన బాబు ని  చూసుకోవటం కోసం రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లేది. అటువంటి కొడుకు ఇంటర్ లో గంజాయి కి అలవాటు పడి తల్లి తండ్రులను ఇబ్బంది పెడుతూ ఆ కుటుంబానికి , తనకి తానే బారం అయిపోయాడు.

విద్యార్థులంతా పై వారిని ఉదాహరణగా తీసుకొని గంజాయి, డ్రగ్స్ కి దూరంగా ఉంటూ ఎండీపీఎస్ చట్టం 1985 పై అవగాహన చేసుకొవాలని తెలిపారు. ఒక్కసారి కనుక

ఎన్ డి పి ఎస్ కేసులో దొరికితే బెయిల్ రాదు, 10 నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష పడే అవాకాసం ఉంది. పాస్ పోర్ట్ రాదు, ప్రభుత్వ , ప్రైవేట్ ఉద్యోగాలు రావు. మీ జీవితం అంధకారం అయిపోతుంది. ఒక్క సారి గంజాయి కేసులో దొరికితే CCTNS పోర్టల్ (క్రైమ్ అండ్ క్రిమినల్ నెట్వర్క్ ట్రాకింగ్ సిస్టం) లో పేరు నమోదు అవుతుంది. అదే విధంగా NIDAAN పోర్టల్ (నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆన్ అరెస్టెడ్ నార్కో ఆఫెండోర్స్) లో కూడా పేరు నమోదు కాబడుతుంది. జీవితకాలం పాటు దాంట్లో పేరు నమోదయి ఉంటుంది. ఒక్క సారి గంజాయి కేసులో CCTNS మరియు NIDAAN పోర్టల్ లో పేరు చేరిందంటే జీవితకాలం పాటు దేశం లో కాని, రాష్ట్రం లో కాని పోలీసుల నిఘా ఎప్పటికీ ఉంటుంద యువత గుర్తుంచుకోవాలని తెలిపారు.

ఈగల్ ద్వారా చాలా రకాలైన ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వీటిలో బాగంగా ఆపరేషన్ చైతన్యం పేరుతో ఏఎస్ఆర్ జిల్లాలో సుమారుగా 375 గ్రామాల్లో గంజాయి పంట గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టి డ్రోన్ సర్విలేన్స్ ద్వారా, కార్డెన్ సెర్చ్ క్యాంపెయన్స్, ఆల్టర్నేటివ్ క్రాప్స్ ద్వారా గంజాయి సాగ అరికట్టడం జరిగింది. గత సంవత్సరంలో గంజాయి సాగు రైతులకు షుమారు 46 లక్షల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది, ఈ సంవత్సరం ప్రభుత్వం రెండు కోట్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించుకుంది. ఆపరేషన్ చైతన్య ద్వారా మౌలికంగా రైతులలో మార్పు తీసుకువచ్చి ఈ రోజున ఆంధ్రప్రదేశ్లో గంజాయి సాగు లేకుండా ఏఎస్ఆర్ జిల్లాలోని ప్రతి రైతు కూడా నిర్ణయం తీసుకున్నారు. పక్క రాష్ట్రాల నుండి గంజాయి రవాణా జరగకుండా అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్లు ఏర్పాటు చేశాం. వివిధ రాష్ట్రాల నుండి ఆంధ్ర మీదగా వెళ్ళు రైళ్ళు అన్నిటిని కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.

ఆపరేషన్ గరుడ లో బాగంగా మెడికల్ షాప్స్ లో ఓటిసి డ్రగ్స్ (ఓవర్ ది కౌంట్) కి ప్రిస్క్రిప్షన్ అవసరం లేదు, NRX డ్రగ్స్ వితౌట్ ప్రిసిప్షన్ అమ్మకూడదు దానిని ఓపియోడ్స్

అంటారు. ఓపియోడ్స్ అబ్యూస్ లో ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానంలో ఉన్నది.దీనిని అధిగమించడానికి చర్యలు చేపడుతున్నాం.ఆంధ్రప్రదేశ్ పోలీస్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఈగల్ అందరు కలిసి ప్రత్యేకంగా ఆపరేషన్ గరుడ ప్రారంభించడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఎవరైతే ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్ అమ్ముతున్నారు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ 1940 అమలు చేయడం జరిగినది.

ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ – టొబాకో ఫ్రీ విద్యాసంస్థల 100 యాడ్స్ పరిధిలో పొగాకు ఉత్పత్తులు సిగరెట్లు అమ్మకూడదు అదేవిధంగా గంజాయి డ్రగ్స్ ఎక్కడ అమ్మకూడదు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా 25 వేలప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించాం. 42 లక్షల ఫైన్ విధించడం జరిగింది. కోప్టా చట్టం ప్రకారం ఎక్కడ కూడా విద్యార్థులు పొగాకుకి సిగరెట్లకి బానిస అవ్వకూడదు, సిగరెట్టు డ్రగ్స్ కి సంబంధం ఏంటి అంటే ఎవరైతే చిన్న వయసులో పొగాకు సిగరెట్లు అలవాటు పడతారు వాళ్ళ టపోమైన్స్/ఆలోచనలు పెరిగి వాళ్లలో ఎక్కువమంది గంజాయికి లేఖ సింథటిక్ డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యయనాలు చెప్తున్నాయి తెలిపారు. కాబట్టి పొగాకు ఉత్పత్తుల విద్యాసంస్థల వద్ద 100 యార్డులు పరిధిలో పొగాకు ఉత్పత్తులు దొరకకూడదనే ఆలోచన తో రాష్ట్రంలో ఉన్న టీచర్లు అందరికి కూడా మేము విజ్ఞప్తి చేసింది ఏమనగా విద్యాసంస్థల సరిహద్దులు చూసుకోండి 1 9 7 2 కి సమాచారం అందించండి లేక లోకల్ పోలీస్ కు సమాచారం అందించండి. మీ ప్రాంతంలో గంజాయి ఉన్నా, ఉందని అనుమానం వచ్చినా 1 9 7 2 కి సమాచారం అందించండి. రాష్ట్రంలో ఉన్న ప్రతి తల్లిని కూడా విజ్ఞప్తి చేసేదేమనగా మీ పిల్లల పై దృష్టి పెట్టండి. ఒకవేళ వాళ్ళు అర్ధరాత్రి ఇంటికి వస్తున్న, చదువులో వెనుకబడుతున్న, ఒంటరిగా గదిలో లేక బాత్రూంలో ఎక్కువసేపు గడుపుతున్న అనుమానించండి. వారిని రక్షించుకోవడం కోసం అనుమానించడంలో తప్పు

కాదు అదేవిధంగా వారు లేనప్పుడు వాళ్ళ గదిని కూడా పరిశీలించండి అనుమానాస్పదంగా ఏదన్న పౌడర్ గాని వీడ్ గాని ఆకులు గానీ దొరికితే కనుక 1 9 7 2 కి సమాచారం అందించండి. మా సలహాలు సూచనలు తప్పకుండా తీసుకోవాల్సిందిగా ప్రతి తల్లికి విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈగల్ ఎస్పి శ్రీ కె.నగేష్ బాబు గారు గారు మాట్లాడుతూ డ్రగ్స్ అనే సమస్య ముందుగా సిగరెట్లు గుట్కాలుతో మొదలయ్యి, తదుపరి గంజాయి వరకు వెళ్తుంది అని తెలిపారు. ఈ మధ్య విశాఖపట్నంలో ఒక కేసులో ఒక డాక్టర్ ఉన్నారు. ఈ డ్రగ్స్ అనేది చాలా వరకు చదువుకున్న వాళ్ళు కూడ ఎక్కువ అలవాటు పడుతున్నారు. చదవడం అనేది కష్టంగా కాకుండా ఇష్టంగా చేయాలి ప్రతి చిన్న సమస్యని పెద్దదిగా చూసి స్ట్రెస్ ఫీల్ అయ్యి దానిని ఉపశమనం పొందటానికి డ్రగ్స్ అలవాటు చేసుకుంటున్నారు కానీ ఆ డ్రగ్స్ అనేవి చివరికి జీవితం నాశనం చేసేలా ఉన్నాయని గమనించలేకపోతున్నారు. ఈ ప్రభుత్వము ఈగల్ వ్యవస్థను స్థాపించింది కేవలం డ్రగ్స్ అనేవి లేకుండా చేయడం కోసమే.

విజయవాడ డీసీపీ శ్రీమతి కెజీవి.సరిత గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ

📌ప్రతి ఒక్కరు తమ జీవితాన్ని సురక్షితంగా, సంతోషకరంగా, ఆరోగ్యంగా ఉంటూ జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని తెలిపారు.

📌డ్రగ్స్ అనే పదానికి విద్యార్థుల జీవితం లో స్థానం లేకుండా చూసుకోవాలని మరియు డ్రగ్స్ తో పాటు లైంగికంగా సంక్రమించే వ్యాధులకు స్థానం లేకుండా చేసి తద్వార ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా రూపుదిద్దుకుందాం అని హితవు పలికారు.

ఈ కార్యక్రమము లో యునైటెడ్ కాలేజీ అఫ్ హోటల్ మేనేజమెంట్ డైరెక్టర్ అబ్దుల్ రజాక్ గారు,ప్రిన్సిపాల్ జగదీష్ గారు,కరెస్పాండంట్ కరిమున్నిస గారు, అడ్మిన్ ఉష రాణి గారు మరియు విద్యార్ధి విద్యార్దినిలు 500 మంది పాల్గొన్నారు.

@@@